**Name of publication: Enadu**

**Date: November 28, 2019**

# మహిళా రైతు క్లబ్ సభ్యులకు విత్తనాల పంపిణీ



**మన తెలంగాణ/చేగుంట:** సెహవాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మరియు చెట్ల నర్సంపల్లి గ్రామ మహిళా రైతులకు కూరగాయల విత్తనాలు అందజేసినట్లు సెహగల్ ఫౌండేషన్ డైరక్టర్ ఆఫ్ స్పెషల్ ప్రాజెక్టు డైరక్టర్ ఎండి. గుప్తగారు తెలిపారు. బుధవారం రోజు దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి మరియు చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలోని మహిళా క్లబ్ మహిళా రైతులకు కూరగాయల విత్తనాలు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా సెహగల్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ మహిళా రైతు క్లబ్‌లుగా ఏర్పాటు చేసుకుని వారికి అదునాతన వ్యవసాయ పద్ధతులు జీవ సంబంధ ఎరువులు తయారీ ,సేంద్రియ పద్ధతుల్లో క్రిమి సంహారక మందులు తయారీ మరియు వాటి వాడకం పై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా రబి సీజన్‌కు గాను వివిద కూరగాయల విత్తనాలు ( బెండ,బీన్స్, ఉల్లి, టమాల,క్యాబేజీ, ధనియాలు )తదితర విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కూరగాయల సాగు వల్ల కలిగే ఉపయోగాలు గూర్చి తెలిపారు.అగ్రికల్చర్ అసిస్టెంట్ ఓంనాథ్ మాట్లాడుతూ గ్రామాల్లో సేంద్రియ పద్ధతుల ద్వారా ఖర్చు తగ్గించి ఎక్కువ దిగుబడులు సాదించే మార్గాలను వివరించారు,ఈ కార్యక్రమంలో సెహగల్ ఫౌండేషన్ సభ్యులు సలావుద్దీన్‌సైఫీ,హైటెక్ సఅడ్ ప్రతినిది బిస్వాల్, చెట్ల నర్సంపల్లి, గొల్లపల్లి గ్రామాల సర్పంచ్‌లు జనార్ధన్‌రెడ్డి, ఎల్లారెడ్డి,ఫౌండేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

**Distribution of Seeds to Women Farmers' Club members**

Enadu: MD Gupta, director-special projects, Sehgal Foundation shared about distribution of vegetable seeds to women farmers' club members of Gollapalli and Chetla Narsampalli villages. While speaking in this connection, Hari Prasad, project officer, Sehgal Foundation said that we have formed the women farmers' clubs and imparted trainings on preparation and using crop nutrients, pesticides with organic methods and latest agriculture technology. He said, as part of this programme, various vegetable seeds (ladyfinger, beans, onion, tomato, cabbage, and coriander) were distributed for this rabi season. He explained about the uses of vegetable forming. Omnadh, agriculture assistant, explained about organic farming methods with low cost and high yield. Salahuddin Saiphy, director-water management, Sehgal Foundation, and others participated in the programme.